విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 29, జనవరి 2025

ప్రహరీ గోడ తొలగించాలి

విశాలాంధ్ర- బనగానపల్లె: అక్రమ కట్టడం ప్రహరీ గోడ తొలగించాలని పంచాయతీ సెక్రెటరీ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలో మిట్టపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన సుబ్బన్న కుమారుడు ఓల్పుల వెంకటపతికి నివాసం చేరుకొని నోటీస్ అందజే శారు. వెంకటపతి గ్రామపంచాయతీ మెయిన్ రోడ్డు స్థలము నందు ప్రహరీ గోడ కట్టడంతో వెంకటపతికి నోటీసు అందజేసినట్లు తెలి పారు. ఏడు రోజులు దినము లోపల ప్రహరీ గోడ తొలగించాలని లేని యెడల చట్టప్రకారంచర్యలు తీసుకుంటాం అని వెంకటపతిని హెచ్చరించారు.

ఇళ్ల స్థలాలకై 5న ధర్నా..

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : సీపీఐ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వ్యక్తిగత అర్జీలు సమర్పించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటం కొనసాగి స్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల విషయంలో నిర్లక్ష్యం చూపడం తగదని తక్షణమే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు పేదలకు కేటాయించాలని కోరుతూ ఆత్మకూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఫిబ్రవరి ఐదో తేదీన ధర్నా నిర్వహిస్తున్నామని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, తాలూకా కార్యదర్శి ప్రతాప్‌లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మహిళా సమైక్య నాయకులు స్వాతి,మూర్తుజాబీ, సీపీఐ నాయ కులు యేసేపు, ఏఐటీయూసీ లల్లూ, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : సీఎం సహాయ నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉయ్యాలవాడ మండలం రూపనగుడి గ్రామానికి చెందిన నందారపు వెంకటసుబ్బారెడ్డి కుటుంబానికి 62 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీఎం నారా చంద్రబాబునాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

హెల్మెట్ వాడండి ప్రాణాలు రక్షించుకోండి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : హెల్మెట్ వాడండి ప్రాణాలు కాపాడుకోండని డిఎస్పీ శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా స్థానిక డీఎస్పీ కార్యాలయం దగ్గర జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతు కుటుంబ పెద్దపై కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని తెలిపారు. అనంతరం ఆర్టీవో క్రాంతి కుమార్ మాట్లాడుతు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచిం చారు. హెల్మెట్ వాడకం గురించి పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ ఇంతియాజ్ భాషా, ఎస్సై శరత్ కుమార్ రెడ్డిలు, పోలీసు సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.

రైతు నమోదును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-అవుకు : మండలంలోని రైతులందరూ రైతు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుండి ఈ కార్యక్రమం ప్రారంభమైందని కావున పొలం ఉన్న ప్రతి రైతు ఆన్లైన్ నందు రిజిస్టర్ అయ్యి 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని ఈ గుర్తింపు సంఖ్య ద్వారా రాబోయే కాలంలో అనేక పథకాలు, ప్రభుత్వ సబ్సిడీలు అమలు చేయబోతున్నారని అన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి రైతు సేవా కేంద్రాల సిబ్బందికి గ్రామ రెవెన్యూ అధికారులకు లాగిన్లు ఏర్పాటు చేశామని అన్నారు. కావున రైతులందరూ ఆధార్ కార్డు పొలం పస్‌బి, మొబైల్ నెంబర్‌తో గ్రామంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పవన్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు పట్టణ అభివృద్ధి కోసం పురపాలక సంఘం ముందుంటుందని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎమ్‌ఏ రషీద్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని పురపాలక కార్యాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిలర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 9 అంశాలు అజెండాలో ప్రవేశపెట్టగా 8 అంశాలను ఆమోదించారు. అంతేకా కుండా బడ్జెట్ సమావేశాల గురించి కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధి కోసం టీడీపీ కృషి

విశాలాంధ్ర - వెలుగోడు : రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమము అభివృద్ధి కోసము తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాఖ్ అహ్మద్ తెలిపారు. వెలుగోడు పట్టణంలోని జామియా సిరాజుల్ అరబిక్ కాలేజ్‌ని మంగళవారం వారు సందర్శించారు. మౌలానా ఈ కాలేజీలోనే చదవడం వల్ల, ఈ కాలేజీ ని సందర్శించి తాను చదివిన జ్ఞాపకాలను జ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను మౌలానా పేరుపేరునా పలకరించి కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులు ఎంఏ మహమ్మద్ షరీఫ్ , మదార్ సా ప్రిన్సిపాల్ మహబూబ్ రెహ్మాన్ స్థానిక మైనార్టీ నాయకులు మోమిన్ రసూల్, కలిలుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మురికి కాలువ పూడిక తొలగింపు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్

ఎదురుగా ప్రధాన మురికి కాలువలో పూడిక తొలగింపును మంగళవారం సర్పంచ్ శివ రాముడు ఆధ్వర్యంలో సిబ్బంది చేపట్టారు. మురికి కాలువ అంత రాళ్ల రప్పలు, కంపచెట్లు,చెత్త చెదారంతో నిండిపోవడంతో మురికి నీరు ప్రవాహానికి అడ్డంగా మారింది. కాలువ చుట్టుపక్కలలోని పోస్ట్ ఆఫీస్, ప్రాథమిక పాఠశాల, కాలనీవాసులు కంపు,దోమలతో తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో సర్పంచ్ స్పందించి జెసిబి సహాయంతో కాలువలోని చెత్తాచెదారంతో పాటు ముళ్ళ చెట్ల, రాళ్లను ట్రాక్టర్లలో నింపి ఊరు బయటకి తరలించారు. కాలువ పారిశుధ్య పనులు చేపట్టడంతో దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

30 యాక్ట్‌ను వెంటనే ఎత్తివేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పరిధిలో 30 యాక్టును పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పోలీస్ యంత్రాం గం నంద్యాల జిల్లాలో ఎన్నడూ లేనటువంటి నూతన చట్టంలాగా తీసుకురావడం దుర్మార్గమని, వెంటనే 30 యాక్ట్‌ను తొలగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఏఎస్పి మందా జావిలిన్ నంద్యాల పట్టణంలో నూతన చట్టం లాగా ప్రకటన చేస్తూ నంద్యాల పరిధిలో 30 ఆక్ట్ అమల్లో ఉంటుందని, ఎలాంటి ప్రదర్శనలు, ఆందోళనలు చేయరాదని తెలపడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ప్రజాస్వామిక పద్ధతికి వ్యతిరేకమని వార న్నారు. జిల్లాలో ముఖ్యంగా పట్టణంలో ఎలాంటి శాంతి భద్రతలు విఘాతం కలిగే చర్యలు, ఉద్యమాలు లేవని, ప్రజలకు ఆటంకం కలిగే పద్ధతిలో కూడా ఉద్యమాలు ఉండవని, పట్టణంలో ఎలాంటి సంఘటనలు జరిగిన గతంలో ఉన్న దశాబ్దాల నుండి పట్టణంలో ప్రశాంత వాతావరణము ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో అనవ సరంగా పోలీసు యంత్రాంగం 30 ఆక్ట్ పెట్టి ప్రజా సమస్యలను పరిష్కారం కొరకు చేయబోయే ఆందో ళనలు చేయకుండా అడ్డుకోవడమేనని ప్రజాస్వామ్య హక్కులను హరించే ఇటువంటి యాక్టును వెంటనే ఆపాలని లేనిపక్షంలో వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

చాపిరేవులో పేలిన గ్యాస్ సిలిండర్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : చిన్న తప్పిదం కుటుంబాలను చిదిమేసిన ఘటన నంద్యాల మండలం చాపిరేవుల గ్రామం లో చోటుచేసుకుంది. తెల్లవారక ముందే జీవితాల్లో విషాదాన్ని నింపింది. బంగా రు భవిష్యత్తు ఉన్న బాలుడు నిద్రలోనే మృత్యువొడిలోకి చేరిన ఘటన కన్న తల్లిని షాక్‌కు గురిచేసింది. కష్టార్జితంతో కట్టుకున్న ఇల్లు నేలమ ట్టమయ్యి,కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రోదిస్తున్నారు. నంద్యాల మండలం చాపిరేవులలో తెల్లవా రుజామున 4 గంటలకు ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలింది. ఇద్దరు మృతి చెందగా పేలుడు ధాటికి రెండు ఇళ్ళ పై కప్పు కూలింది. 8మందిని కాలిన గాయాలతో ప్రభుత్వ ఆసుప త్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. మంటలను అదుపులోకి తెచ్చి, శిథిలాల కింద చిక్కుకొని మృతి చెందిన బాలుడు, వృద్ధురాలు ఇద్దరినీ 3 గంటలు శ్రమించి మృతదేహాలను ఫైర్ సిబ్బంది బయటికి తీశారు. ప్రభుత్వం ఆదుకుంటే తప్ప కోలుకునే పరిస్థితి లేదు.

ఇంటి నిర్మాణాల కోసం ఉద్యమిస్తాం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు

విశాలాంధ్ర-డోన్ : డోన్ పట్టణం పేరంటాలమ్మ గుడి దగ్గర పేద ప్రజలు ఇంటి నిర్మాణాలు చేపడితే మున్సిపల్ అధికారులు అడ్డుకుంటే ఉద్యమిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య హెచ్చరించారు.మంగళవారం స్థానిక పేరంటాలమ్మ గుడి దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో పేరంటాలమ్మ గుడి దగ్గర పట్టాలు పొందిన లబ్ధిదారుల సమావేశం డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2013వ సంవ త్సరంలో పేద ప్రజలకు అప్పటి ప్రభుత్వం మం జూరు చేసిందని, వాటిలో అధికారికంగా పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపడుతుంటే డోన్ మున్సిపల్ అధికారులు అడ్డుకోవడం దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2012 సంవత్సరంలో సీపీఐ ఆధ్వర్యంలో పేద ప్రజలకి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని నిరాహార దీక్షలు చేయడం జరిగిందని ఆ ఫలితంగానే అప్పుడున్న అధికారులు పట్టాలు మంజూరు చేశారని వారు తెలిపారు. పేద ప్రజలు ఇల్లు లేక పట్టణంలో అధిక బాడిగలు కట్టుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వాలు ఎన్ని మారినా పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేరడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము అప్పట్లో పట్టాలు మంజూరు చేస్తే ప్రభుత్వ అధికారులు ఇప్పుడు ఆ స్థలాలకు విలువ పెరిగిందని పేద ప్రజల ఇంటి నిర్మాణాలను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. పేద ప్రజలు ఇంటి నిర్మాణాలు చేపడితే మున్సిపల్ అధికారులు అడ్డుకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ వారికి అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డోన్, ప్యాపిలి, మండల కార్యదర్శులు బి.నారాయణ, పి.వెంకటేష్, డోన్ పట్టణ సహాయ కార్యదర్శి ఎన్.కె రామ మోహన్ ఏఐటీయూసీ కార్యదర్శి జి. అబ్బాస్ ఏ ఐవైఎఫ్ మండల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు హరికృష్ణ, పృధ్వి కుమార్, రజాక్,రాఘవేంద్ర, నాయకులు పట్టాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవిస్తే పీడీ యాక్ట్ తప్పదు

జీనపల్లె ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు

విశాలాంధ్ర ఎఫెక్ట్ EFFECT

విశాలాంధ్ర - శిరివెళ్ల : ప్రభుత్వ పాఠశాలల్లో గాని పరిసరాలలో గాని మద్యం సేవించి అపరిశుభ్రతకు అసాంఘిక కార్యకలాపా లకు కారణమైతే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆళ్ళగడ్డ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ హెచ్చరించారు. మండల పరిధిలోని జీనపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను ఎక్సైజ్ శాఖ అధికారులు మంగళవారం సాయం త్రం సందర్శించి తనిఖీ చేశారు. మందుబాబులు ఎవరైనా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారా లేదా అని నిశితంగా పరిశీలించి నిఘా పటిష్టపరి చారు. మారుమూల ప్రాంతమైన పట్టణమైన ప్రభుత్వ పాఠశాలలో మద్యం సేవించి కాళీ మద్యం బాటిల్లు స్నాక్స్ వ్యర్థ పదార్థాలు పడేసి అపరిశుభ్రం చేస్తే సహించేది లేదన్నారు. జీనపల్లె ప్రభుత్వ పాఠశాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచామని అక్కడ మద్యం సేవించినట్లైతే తక్షణమే సమాచారం అందించే సాంకేతికను సిద్ధం చేసినట్లు సీఐ విజయ్ కుమార్ తెలిపారు. మద్యం సేవించడం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడం జరిగితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఘాటుగా హెచ్చరించారు. ఆళ్లగడ్డ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో మద్యం సేవించిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన 9440902537 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా సిఐ పేర్కొన్నారు. ఈ తనిఖీలో అల్లగడ్డ ఎక్సైజ్ శాఖ ఎస్సై వై శ్రీనివాసులు హెడ్ కానిస్టేబుల్ ఎస్.ఎంటి షేక్ షరీఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇలా అయితే.. సరఫరా ఎలా సాధ్యం

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి దిగువకు నీటిని తీసుకెళ్తూ శ్రీశైలం ప్రాజెక్టును ఒక వైపు ఖాళీ చేస్తూ మరో వైపు జల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లాలోని ఐదు రిజర్వాయర్లతో అనుసంధానం చేసి ప్రజలకు తాగు నీరు అంటున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురా లు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెయిం టనరీ హాల్‌లో 20 సూత్రాల పథకం అమలుపై రాష్ట్ర చైర్ ఫర్సన్ లంకా దీనకర్ అధ్యక్షతన నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ తదితర జిల్లా స్థాయి అధికారులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల జిల్లా అలగనూరు రిజర్వాయర్ ప్రధానకట్ట కుంగి, ఇదేళ్ళగా అలగ నూరు రిజర్వాయర్‌లో చుక్క నీరులేదు, నీరు ఉండాల్సిన చోట రిజర్వాయర్‌లో పశువులు మేపుకుంటూ కొందరు పొలాలు సాగుచేసుకుంటు న్నారని, ఇలా రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లలో ఉండాల్చిన టీఎంసిల నీరునిల్వ ఉంచడానికి అవకా శం లేదు, ఉన్న నీటిని రైతుల ఆయకట్టు సాగుకు, పరిశ్రమలకే సరిపోవడం లేదని, జల్ జీవన్ మిషన్ నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి, స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యం నెరవేరడం లేదని, ప్రధానమంత్రి మోడీ లక్ష్యం నెరవేరాలంటే నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేయడమేనని, దీంతో సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిలో సుమారు 60 టిఎంసిల నీరు నిలుస్తుం దని, నంద్యాల జిల్లాతో పాటు రాయలసీమ ప్రాజెక్టు లకు నీరు అంది సాగు, తాగునీరు అందుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అధికారులు అంచనా వేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సక్రమంగా నివేదికలు అందించి నిధులు దుర్వినియోగం కాకుండా నిజమైన భాధితులకు పథకాలు అందేలా చూడాలని, గత వైసీపీ పాలనలో కేవలం వైసీపీ నాయకుల లబ్ధికోసం జల్ జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారని, ఆలాంటి పొరపాటు మళ్ళీ మా ఉమ్మడి ప్రభుత్వంలో జరుగకుండా చూడాలని అధికారులను ఎంపీ శబరి కోరగా 20 సూత్రాల పథకం అమలు రాష్ట్ర చైర్ ఫర్సన్ లంకా దినకర్ వెంటనే జిల్లా ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్ ను ఎంపీ, జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ ల మాటలు విన్నారుగా గత ప్రభుత్వ తప్పిదాలు మళ్ళీ జరుగకుండా చేస్తూ జల్ జీవన్ మిషన్ నంద్యాల జిల్లాలో సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా అమలు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

రజకులపై దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : గ్రామాలలో ఇప్పటికీ రజకులపై దాడులు లైంగిక వేధింపులు జరుగుతున్నాయని ప్రభుత్వం వాటిని అరికట్టాలని రజక సంఘం రాష్ట్ర నాయకులు అలవకుండా మద్దిలేటి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు సిఐ రమేష్ బాబుతో కలిసి భారతీయ రజక విద్య సేవా సంఘం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన నేటికీ గ్రామాలలో రజకులపై దాడులు వేధింపులు ఆగడం లేదన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుకునే విద్యా ఉద్యోగ ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల రజక నాయకులు పెద్ద ఓబులేసు,సుబ్బరాయుడు, రవి, మాధవ, నరసింహులు, పుల్లయ్య, కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరులో అగ్నిప్రమాదం.. పశువులపాక దగ్ధం

- 30 గొర్రెలు, పొట్టేళ్లకు గాయాలు
- రూ.2 లక్షల వరకు నష్టం

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని చిలకలూరు గ్రామంలో సోమవారం రాత్రి సంభవించిన అగ్నిప్ర మాదంలో పశువుల పాక దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.2 లక్షల విలువచేసే గొర్రెలు పొట్టేళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన వెంకటరమణ అనే రైతు పశువుల పాకలో తనకున్న గొర్రెలు పొట్టేలను కట్టివేసి ఉంచారు. రాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించి పశువులపాక పూర్తిగా కాలిపోయిందని గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో రైతుకు తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరారు.

కారు బోల్తా.. మహిళ మృతి

విశాలాంధ్ర - ప్యాపిలి : మండల పరిధిలోని పోతు దొడ్డి గ్రామ సమీపంలో 44వ నంబర్ జాతీయ రహదారి రోడ్డు సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడటంతో మహిళ శ్రీలత వయస్సు 38 అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు కదిరి పట్టణానికి చెందిన కార్తిక్, శ్రీలత వారి కూతురు కదిరి నుంచి హైదరాబాద్ వెళ్లారు. అయితే తిరిగి హైదరాబాదు నుంచి కదిరికి వెళ్తుండగా పోతు దొడ్డి గ్రామ సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి బోల్తాపడడంతో శ్రీలత అక్కడక్కడ మృతి చెందింది. భర్త కార్తీక్ స్వల్ప గాయాలయ్యాయి. ప్యాపిలి ఎస్సై మధుసూదన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రసాభాసగా ఉపాధి హామీ గ్రామసభ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై మంగళవారం గ్రామసభ నిర్వహిం చారు. సామాజిక తనిఖీ అధికారుల తీరుపై గ్రామంలోని పలువురు ఉపాధి హామీ కూలీలు గ్రామ ప్రజలు గ్రామ ముఖ్య నాయకులు పలు విమర్శలు చేశా రు. సమాచారం ఇవ్వకుండా సామాజిక తనిఖీ పై గ్రామ సభ నిర్వహించడం ఏమిటని నిలదీశారు. ఉపాధి హామీ పథకం కింద శిరివెళ్ల గ్రామంలో జరిగిన టువంటి పలు అభివృద్ధి పనులు మరియు ఉపాధి పనుల గురించి సోషల్ ఆడిట్ సిబ్బంది వివరించారు. గ్రామంలోని పలువురు నుండి అర్జీలు స్వీకరించారు. ఈ నెల 30న మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ పై మండల స్థాయి బహిరంగ సమావేశం ఉంటుందని సోషల్ ఆడిట్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప ఎపిఏం రామసుబ్బయ్య, ఉపాధి హామీ సిబ్బంది,ఈవో అశ్వినీ కుమార్ సర్పంచ్ గ్రామ ప్రముఖులు సూర రామ ఉల్లి వెంకటసుబ్బయ్య, కెసి కెనాల్ టిసి మెంబర్ కే జీక్రియా, సూర పెద్దన్న, ఇతర ప్రముఖులు ఉపాధి హామీ కూలీలు ప్రజలు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభించిన బీసీ ఇందిరారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి బీసీ ఇందిరా రెడ్డి. బనగానపల్లె పట్టణంలోని మార్కెట్ యార్డు నందు కీ.శే.పుల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి స్నేహితుల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా క్రికెట్ స్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా క్రికెట్ ఆడి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిర రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించా లని అన్నారు. క్రీడలకు బీసీ కుటుంబం ఎప్పటికీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, సంగు శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, గుళ్లదూర్తి హరి, విజయభాస్కర్ రెడ్డి, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నాడు రద్దు.. నేడు పునరుద్ధరణ

మునిసిపల్ కౌన్సిల్ వింత పోకడ...

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం శ్రీనివాస్ నగర్ శ్రీనిధి హోటల్ నుంచి పద్మావతి నగర్ మేయిన్ రోడ్డు వరకు 50 అడుగుల మాస్టరు ప్లాన్ రోడ్డు గతంలో మంజూరు చేశారు. 31-7-24 కౌన్సిల్ తీర్మానంలో రద్దు చేయబడిన రోడ్డును ఇప్పుడు మళ్ళీ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశ పెట్టడం సమంజసం కాదని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని మంగళవారం చైర్పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి నిర్వహించారు. అజెండాలోని 24 అంశాలపై చర్చించి ఆమోద ముద్ర వేశారు. శ్రీనిధి హోటల్ నుంచి పద్మావతి నగర్ వరకు 50 అడుగుల రోడ్డు వెడల్పులో ఏడున్నర సేంట్ల స్థలం కోల్పోయిన బాధితులకు తగిన న్యాయం చేయా లని మహబూబ్ వలి పేర్కొన్నారు. జనాభాకు తగిన విధంగా రోడ్డు వెడల్పు చేయడం మంచి శుభ పరిమాణమేనని కౌన్సిలర్ ఖండే శ్యాంసుంధర్ లాల్ అన్నారు. చైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధికి తగు విధంగా రద్దు చేసిన రోడ్డును పునరుద్ధరణ చేయాల్సి వచ్చిందన్నారు. ప్రతిపాదనలు కర్నూలు పట్టణాభివృద్ధి సంస్థకు పంపిస్తునట్లు కమిషనర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. సైనిక ఉద్యోగి మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి మున్సిపాలిటీలో ఏదోక ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కౌన్సిలర్ దేశం సులోచన డిమాండు చేశారు. పట్టణంలో వివిధ రకాల పన్నులు 30 కోట్లు రావలసి ఉందని, దానిని సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర - రుద్రవరం : వ్యవసాయ రైతులకు ఎరువు లను అధిక ధరలకు విక్రయిస్తే అలాంటి యాజమాన్య షాపుల పై చట్టపరమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందని వ్యవ సాయ సహాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగేంద్ర ప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం మండలంలోని ఆలమూరు గ్రామంలో ఎరువులు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్నస్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్లు, ఈ పుస్తకాలు ,ఈపాస్ మిషన్లోని ఎరువులు నిలువలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు విలేజ్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 29, జనవరి 2025

అధ్వానంగా తయారైన రహదారులు

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని కైరుప్పల, కల్లపర్రి, బైలుపత్తికొండ, గార్లపెంట గ్రామాల్లో రహదారులు అడుగుకో గుంతతో అధ్వానంగా మారాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. మంగళవారం కైరుప్పల మీదుగా కల్లపర్రి, బైలుపత్తికొండ, గార్లపెంట ఆదోనికి వెళ్లు రహదారిపై సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో రోడ్లు వేయడానికి రెండుసార్లు శంకుస్థాపన చేసి సగం పనులు వరకు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు, వాహనదారులు తారు రోడ్డు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నిలిచిపోయిన రోడ్డు పనులను తక్షణమే చేపట్టాలన్నారు. ఈ మాలమూల గ్రామాలకు ఎర్ర బస్సు ఎప్పుడు వస్తారో తెలియదని, తారు రోడ్డు నిర్మాణం పూర్తయితే ఎర్ర బస్సు తిరగడానికి సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఎన్నికల ముందు ఓట్లు అడగడానికి నాయకులు వస్తారే తప్ప ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారని దుయ్యబట్టారు. కైరుప్పల నుండి కల్లపర్రి, బైలుపత్తికొండ, గార్లపెంట మీదుగా ఆదోనికి వెళ్లు ఆర్ అండ్ బీ రోడ్డు అర్ధాంతంగా నిలిచిపోవడం జరిగిందన్నారు. తక్షణమే కుటుంబ ప్రభుత్వం పనులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి విరుపాక్షి, సహాయ కార్యదర్శి రాజశేఖర్, సీపీఐ సీనియర్ నాయకులు సుంకన్న, తిక్కయ్య, దేవేంద్ర, బడేసాబ్, మల్లన్న, వెంకటేష్, హనుమంతు, శరవప్ప, రామాంజనేయులు, రంగప్ప, శాఖ కార్యదర్శి వీరేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, మండల నాయకులు శేఖర్, సురేష్, రేవన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు ఏది భద్రత?

- మొన్న వెంకటగిరి
- నేడు కర్నూలు
- విద్యాలయాల్లో కరువైన భద్రత

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి సుమారు 76 ఏళ్లు దాటినా నేటికి బాలికలు పాఠశాల్లో, కళాశాల్లో కూడా రక్షణ కరువైంది. మొన్నటికి మొన్న కోడుమూరు మండలం వెంకటగిరి పాఠశాలలో ఒక బాలికపై ఉపాధ్యాయుడు లైంగిక దాడి సంఘటన మరువక ముందే నగర శివారులోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో అర్ధరాత్రి బాలిక గదిలో జుట్టుకత్తరించి, చేతి మణికట్టు దగ్గర కోసి, కత్తితో దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఇలాంటి సంఘటనలు జరిగినపుడు అటు ప్రభుత్వం, ఇటు అధికారులు ఎటువంటి రాజకీయ వత్తిడిలకు లొంగకుండ కఠినచర్యలు తీసుకుంటే మరోసారి ఇంటువంటి సంఘటనలకు తావుండదు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఆయేషా మీరా హత్య, కర్నూలు నగర శివారులోని ఒక పాఠశాలలో సుగాలి ప్రీతీబాయి హత్య ఆయా పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగానే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. బాలికల హాస్టల్ రూంలోకి అర్ధరాత్రి అగంతకుడు ఎలా ప్రవేశిస్తాడు.. ఇది యాజమాన్యం నిర్లక్ష్యం కాదా, సెక్యూరిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం యాజమాన్యానికి లేదా, సెక్యురిటీ గార్డులు ఏర్పాటు చేశామని చేతులు దులుపుకోవడం కాదు. అర్హత ఉన్న వారిని సెక్యురిటీ ఏర్పాటు చేసుకోవడంతోపాటు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. నిజంగా బాలికల హాస్టర్ వద్దకు తల్లిదండ్రులు పోతే రకరకాల ప్రశ్నలు వేసి ఇబ్బందులు కలిగించే యాజమాన్యం అగంతకులు ఎలా బాలికల రూపంలోకి పోయారో తెలియచేయాల్సిన అవసరం ఉంది. ఆదివారం అర్ధరాత్రి ఎస్ఆర్ కళాలలోని బాలిక హాస్టల్‌లో ప్రవేశించి బాలిక జుట్టుకత్తరించి, బాలికనును కత్తితో మణికట్టుపై కోసి గాయపరిస్తే యాజమాన్యం నిర్లక్ష్యం వ్యవహించడం దుర్మార్గం కాదా, తల్లితండ్రులకు సోమవారం మధ్యాహ్నం సమాచారం ఇవ్వడం ఏమిటి. బాలికలు ఇంటి నుండి బయటకు వచ్చిన తరువాత వారు అడుగడుగునా సవాళ్ళు ఎదుర్కొన వలసి వస్తుంది. చివరకు పాఠశాలకు పోతే పాఠశాలలో విద్యాబోధనలు చెప్పాల్సిన కొంత మంది గురువుల నిర్వాకం వలన సిగ్గుపడవలసిన పరిస్థితి ఏర్పడింది. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలు లక్షల రూపాయలలో ఫీజులు వసూలుచేసుకుంటూ, పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, చివరకు బెల్టులు, షూలు, టైలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. లక్షల రూపాయలు వసూలుచేస్తున్న యాజమాన్యంకు వారి రక్షణ బాధ్యత తీసుకోవడంతో మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాలకులు, అధికారులు రాజకీయ వత్తిడిలకు లొంగకుండా పాఠశాలలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండాలంటే యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇటువంటి పాఠశాలల, కళాశాలలో యాజమాన్యంపై కేసులు నమోదు చేసి మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. ఎస్ఆర్ కళాశాలలో జరిగిన సంఘటనపై ఇంత వరకు పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఆర్ఐఓ, ఐసీడీఎస్ అధికారులు మాత్రం మంగళవారం విచారణ చేపట్టారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి సంఘటన ఎలా జరిగింది అనే విషయం నిజనిజాలు బయటపెట్టాల్సిన అవసరం ఉంది.

పెద్దహ్యాటలో సీసీ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని పెద్దహ్యాట గ్రామంలో మంగళవారం జడ్పీటీసీ నిధులతో రూ.5 లక్షలతో వీరేష్ ఇంటి నుంచి భద్ర ఇంటి వరకు సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. జిల్లా వైసీపీ సీనియర్ నాయకుడు కోగిల తోట శేషప్ప భూమి పూజ చేసి ప్రారంభించారు. గ్రామంలో రోడ్డు లేక ప్రజలు నానా అవస్థలు పడేవారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హెషన్ బాష, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి, ఎంపీటీసీ శివన్న నాయకులు ముద్దప్ప, పంపా రెడ్డి, శేఖర్, నాగప్ప, ఆటో మల్లయ్య, చిన్నహ్యాట మల్లయ్య, పెద్దహ్యాట మల్లయ్య, వీరేష్, భద్ర, మర్రిస్వామి, దర్గప్ప పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్: చదువుతోపాటు క్రీడలు ముఖ్యమేనని క్రీడాయి కార్యదర్శి బ్రిజేష్ సింగ్ అన్నారు. పట్టణంలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సౌత్‌జోన్ ఫుడ్‌బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ముఖ్యఅతిథిగా క్రీడాయి కార్యదర్శి బ్రిజేష్ సింగ్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని, ప్రతిభగల పేద క్రీడాకారులను ప్రోత్సహించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ బాల్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, తమిళనాడు ఫుడ్ బాల్ కార్యదర్శి ప్రశాంత్, తెలంగాణ కార్యదర్శి ఆదర్శ్, జిల్లా యోగాసనా అధ్యక్షుడు శివరాజు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు

విశాలాంధ్ర-గూడూరు: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు లభించడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో గూడూరు పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మణి రాజు, మల్లపు సంజయ్ ఆధ్వర్యంలో దళిత నేతలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేసిన సామాజిక సేవను గుర్తించి కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జూలుపాల వెంకటేశ్వర్లు, ఆబెల్, సృజన్, పౌలు, సురేష్, కిషోర్, చంటి, ఈసాకు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట కొరకు రూ.25 వేల విరాళం

విశాలాంధ్ర -చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గ పరిధిలోని కురుకుంద గ్రామములో శ్రీ లక్ష్మి నరసింహ ఈరన్న స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవానికి . ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి తనవంతుగా రూ.25 వేల విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుకుంద గ్రామ ప్రజలు దేవాలయం కమిటీ సభ్యులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణపై దృష్టి

విశాలాంధ్ర - ఆదోని: పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆదోని డీఎస్పీ హేమలత తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఏసీపీ కృష్ణ సింగ్, టీపీవో బాలమద్దయ్య, ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ట్రాఫిక్‌పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ హేమలత మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు. సీసీ కెమెరాలు, స్పీడ్ బ్రేకర్లు, ప్రధాన రోడ్లలో లైటింగ్ ఏర్పాటు చేసి రోడ్డుకు ఇరువైపులా ఫ్లెక్సీలు తొలగించడం లాంటి పనులను వెంటనే అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అవగాహన కల్పిస్తామని అన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని పుచ్చకాయల మాడ రైతు సేవా కేంద్రంలో మంగళవారం కందులు కొనుగోలు కేంద్రాన్ని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, గ్రామ సర్పంచ్ హరిత, మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన విధంగా కందులు పండించిన రైతులకు మద్దతు ధర క్వింటానికి రూ.7550 చొప్పున డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.

కంది పంట విక్రయానికి రిజిస్ట్రేషన్ చేసుకోండి

విశాలాంధ్ర - ఓర్వకల్లు: రైతులు కంది పంట విక్రయానికి రైతుసేవా కేంద్రంలో తమపెర్లు నమోదుచేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జీవీజీ సుధాకర్ తెలిపారు మండలంలోని పూడిచర్ల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శనగ పంటను పరిశీలించారు రైతులకు వ్యవసాయ సలహాలు సూచనలు తెలిపారు. రబీ సీజన్లో వేసిన ప్రతి రైతు తమ పంటలను పంట నమోదు చేయించుకుని, ఈకేవైసీ తప్పకుండా చేయించుకోవాలన్నారు. భాస్కర్ ఏఈఓ, వీఏఏ అమీర్ ఖాన్ పాల్గొన్నారు.

ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-గూడూరు: ఆడపిల్లను సంరక్షించడం అందరి బాధ్యత అని జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు, డాక్టర్ ప్రత్యూష అన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను డాక్టర్ నాగప్రసాద్ బాబు, డాక్టర్ ప్రత్యూష సందర్శించి భేటీ బచావో బేటి పడావో పై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లను ఆదిలోనే అంతం చేయకుండా కాపాడలన్నారు. జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ శ్రీనివాస శెట్టి, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను అమలు చేయాలన్న ఆలోచన విరమించుకోవాలి : కేంద్ర కార్మిక సంఘాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 5వ తేదీన పార్లమెంటులో పెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ కాపీలను దగ్ధం చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపును విజయవంతం చేయాలని కార్మికసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శి జి.చంద్రశేఖర అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ము నెప్ప, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజిబాబు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన 4లేబర్ కోడ్‌లను ఏప్రిల్ 1వ తేదీనుండి అమలు చేయాలనే బీజేపీ ప్రభుత్వ ఆలోచనలు విరమించుకోవాలన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ చట్టాన్ని అమలు చేస్తూ, పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ కార్మికులకు పింఛన్ డబ్బులు పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపి వేయాలని ప్రధాన డిమాండ్ల సాధన కొరకు ఫిబ్రవరి 5వ తేదీన పది కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన కార్యక్రమాన్ని కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలలో కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగేశ్వర రావు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం.నాగన్న, యూటీయూసీ జిల్లా కార్యదర్శి తిరుపాలు, ఐఎఫ్‌టీ యూసీ జిల్లా కార్యదర్శి రాజు, ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి బత కన్న ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి.వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.కృష్ణారెడ్డి, నగరు ఉప ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, టీవీ9 జిల్లా కార్యదర్శి ఏ ఈశ్వర్, నగర అధ్యక్షులు ఎన్.రాము పాల్గొన్నారు.

పదవులు కాదు.. కార్యకర్తలే పార్టీకి శాశ్వతం

విశాలాంధ్ర -చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గంలో పార్టీ అనుబంధ విభాగాలలో పదవులు చేపట్టిన ఆస్పరి మండలనికి చెందిన ప్రభాకర్ రెడ్డి రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు బాలయ్య శెట్టి, వాణిజ్య నియోజకవర్గం అధ్యక్షులు, లక్ష్మన్న యాదవ్ కళాకార కల్చర్ నియోజవర్గ అధ్యక్షులు డి.అశోక్ ఆలూరు యూత్ వింగ్ అధ్యక్షులు వారికి ఎమ్మెల్యే విరుపాక్షి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలే బలంగా ఉన్నారని, ఉంటారని అన్నారు. మంగళవారం వివిధ అనుబంధ విభా గాల్లో పదవులు చేపట్టిన ప్రతి ఒక్కరు పార్టీకి కష్టపడి వెన్నుదండగా ఉండి పార్టీని బలోపేతం చేయాలన్నారు. అందరిని కలుపుకొని పోయి పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని వారికి సూచించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి, లక్ష్మన్న యాదవ్, బాలయ్య శెట్టి, డి.అశోక్ మాట్లాడుతూ తమను గుర్తించి వివిధ అనుబంధ విభాగాల్లో పదవులను ఇవ్వడం గౌరవంగా ఉందని, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు తక్షణమే ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర - కల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయం మేరకు వెంటనే పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ముజఫర్ నగర్ సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు. సీపీఐ నగర నాయకులు బీసన్న అధ్యక్షత వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణిరెడ్డిలు మాట్లాడుతూ ముజఫర్ నగర్ లోని మాదిరాజు నగర్, బీఆర్ రెడ్డి నగర్ నగర్‌లో అనేక మంది పేదలు అద్దెగృహాల్లో నివసిస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం పేదలకు గుర్తించి ఇంటిస్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వీఆర్ఓ నాగార్జునకు వినతిపత్రం అందచేశారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, నగర కార్యదర్శి భారతి, పావని, సోఫియా, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సోమన్న ,అంబేద్కర్ నగర్ శాఖ కార్యదర్శి రాజేష్, ముజఫర్ నగర్ ఇండ్ల స్థలాల బాధితుల కమిటీ కన్వీనర్ రబియా, మల్లికార్జున, వలి, షరీఫ్ నగర్ శాఖ నుండి భీముడు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు చేయించండి

విశాలాంధ్ర - కోడుమూరు : ఆరేళ్లలోపు వయసున్న పిల్లలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు నమోదు చేయించాలని కోడుమూరు మండల అభివృద్ధి అధికారి ఏసీ రాముడు అంగన్వాడి టీచర్లకు సూచించారు. మంగళవారం పట్టణంలో స్థానిక బీసీ కాలనీలోని స్త్రీ, శిశుసంక్షేమశాఖ కార్యాలయములో ఐసీడీఎస్ సీడీపీవో వరలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ కొత్తగా ఆధార్ కార్డ్స్ జనరేట్ చేసే కార్యక్రమం జరుగుతుందని, దానికి సంబంధించి మండలంలో మూడు గ్రామాల్లో ఆధార్ సెంటర్స్ పనిచేస్తున్నాయని తెలిపారు.

సాగు చేసిన పంటలకు రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: రైతులు రబీ సీజన్లో సాగుచేసిన పంటలకు వేలి ముద్రలు, ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని పోలకల్ గ్రామం నందు మంగళవారం మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్ నందు సాగు చేసిన పంటలకు వందశాతం రైతులు వేలిముద్రలు ఈకేవైసీని చేయించుకోవాలని తెలిపారు. కందుల్లో 12 తేమ శాతం ఉండాలని, కందులు ప్రభుత్వమునకు అమ్మదలుచుకునేవారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇంచార్జీని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు, వీఏఏలు, భరత్, ఆఫ్రీన్, ఏంపీఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పులకుర్తిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - కోడుమూరు : మండలంలోని పులకుర్తి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.రవి ప్రకాష్ ఆధ్వర్యంలో రైతులకు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఆయన పులకుర్తి గ్రామంలోని రైతులు సాగు చేసిన వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలను రైతు సేవ కేంద్రం సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో రవిప్రకాష్ మాట్లాడుతూ వేరుశనగ, మొక్కజొన్న పంటలు సాగుచేసిన రైతులకు వంట తెగుళ్లు, వాటి నివారణకు వినియోగించాల్సిన రసాయనిక మందులు ఎరువులు తదితర వాటిపై పలు సలహాలు, సూచనలు చేశారు. మండల వ్యవసాయ అధికారితో పాటు రైతు సేవ కేంద్రం సిబ్బంది కొండయ్య, అంజలి పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నగరంలోని శ్రీ నగర్ కాలనిలో ఉన్న కే4 పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసిని ఆధ్వర్యంలో మంగళవారం క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నిహారిక (రేడియాలజిస్ట్), చైతన్య గ్రూప్ పాఠశాలల ఏజీఎం సురేష్, ఆర్ఐ రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భం గా డాక్టర్ నిహారిక మాట్లాడుతూ క్రీడల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను అద్భుతంగా ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన క్రీడల్లో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఏజీఎం సురేష్ బహుమతులు ప్రధానం చేసి విద్యార్థులను అభినంచించారు. ఈ కార్యక్రమంలో ప్రీప్రైమరీ ఇంచార్జీ వనజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

తిరుపతి తొక్కిసలాట ఘటనలో బాదితురాలికి పరిహారం అందజేసిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వైకుంఠ ఏకాదశి టోకెన్‌ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధితులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పరిహారం అందజేశారు. కర్నూలు జిల్లా ఆలూరుకు చెందిన బోయ వెంకటలక్ష్మికి కర్నూలు నగరంలోని మంత్రి కార్యాలయంలో రూ.2 లక్షల చెక్కును అందజేశారు. టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్, ఆలూరు టీడీపీ ఇంచార్జి వీరభద్ర గౌడ్‌తో కలిసి బాధితురాలికి చెక్కు ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనం చేయించాలని బాధితురాలు అడగ్గా.. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఆమెకు తెలిపారు.

ఆయిల్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు: వేరుశనగ ధర పూర్తిగా పతనమైంది తక్షణమే వేరుశనగను రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కె.జగన్నాథం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు. వేరుశనగ ధర పంట రాకముందు ఒక క్వింటాలు రూ.8 వేల వరకు ధర పలికిందని, రైతులు దగ్గర నుండి పంట మార్కెట్లోకి వచ్చేలోగా హఠాత్తుగా 4500 పడిపోయిందన్నారు. దీని వల్ల వేరుశనగ రైతులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఒక ఎకరం వేరుశనగ పంట పండించడానికి రూ.50 వేల నుండి రూ.60 వేల ఖర్చు వస్తుందన్నారు. ఇంత పెట్టుబడి పెట్టి పంట పండించిన గిట్టుబాటు ధర రావందువలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మార్కెట్లో ఏజెంట్లు వ్యాపారస్తులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. వెంటనే వేరుశనగ పంటకు ఆయిల్‌ఫెడ్ ద్వారా రూ.10 వేల ప్రకారం ప్రభుత్వ కొనుగోలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ అధికారితో సంప్రదించి రైతులకు భరోసా ఇవ్వాలని కె.జగన్నాథం పేర్కొన్నారు.

ఫ్లెక్సిబుల్ ఫైనాన్సింగ్ అప్షన్లతో విద్యార్థులకు టాటా క్యాపిటల్ మద్దతు

విశాలాంధ్ర- కర్నూలు: రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థులు సన్నద్ధమవుతున్న ప్రస్తుత తరుణంలో, టాటా గ్రూప్ వారి ఫ్లాగ్‌షిప్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ టాటా క్యాపిటల్ లిమిటెడ్ (టీసీఎల్) తన విద్యా రుణ ఆఫర్లతో కుటుంబాల ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి అడుగులు వేస్తోంది. మేనేజ్ మెంట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ (క్యాట్, ఎక్స్ ఏటీ, స్నాప్), విదేశాల్లో ఉన్నత విద్యకు ప్రామాణిక పరీక్షలు (జీఆర్, శాట్, జీమ్యాట్), ఇంగ్లీషు భాష ప్రావీణ్య పరీక్షలు (ఐఈఎల్ టీఎస్, టోఫెల్) వంటి క్లిష్టమైన పోటీ పరీక్షల ఫలితాలు ప్రకటించడంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం మంచి కోర్సులను ఎంచుకుంటున్నారు. విద్యాఖర్చుల భారాన్ని తగ్గించడానికి రూపొందించిన టాటా క్యాపిటల్ వారి విద్యా రుణాలు రూ.85 లక్షల వరకు పూచీకత్తు లేకుండానే అందుతాయి. మొత్తం చదువుకయ్యే ఖర్చును కవర్ చేయడానికి రూ.2 కోట్ల వరకు సెక్యూర్డ్ రుణాలను అందిస్తాయి. ట్యూషన్ ఫీజులు, జీవన ఖర్చులు, స్టడీ మెటీరియల్, ఇతర ఖర్చులతో సహా విస్తృత శ్రేణి ఖర్చులను కవర్ చేసే దేశీయ, విదేశీ విద్యా అవసరాలను ఈ సంస్థ తీరుస్తుంది.

విధుల్లో పోటీతత్వం ఉండాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రతి ఉద్యోగి విధుల్లో పోటీ తత్వంతో పని చేయాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ బడాయి పంపాపతి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఉత్తమ ఉద్యోగిగా అవార్డులు అందుకున్న మండల కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వీరభద్రయ్య, మండిగిరి సీనియర్ పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్‌లను సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో శాలవాలు వేసి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి విధుల్లో ముక్కుసూటిగా పనిచేస్తూ తోటి ఉద్యోగులతో పోటీ తత్వంతో పని చేయాలని అప్పుడే అవార్డులు అందుతాయన్నారు. గత నాలుగు దశాబ్దాలకు పైబడి వివిధ హోదాల్లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి జనార్ధన్, రామస్వము, కపట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: పేదలకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, సహాయ కార్యదర్శి విజయ్, లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబీ నాగరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రతి నిరుపేద కుటుంబానికి గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ .4 లక్షల ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి సూటిగా హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలలలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై కోట్ల రూపాయల భారం మోపిందన్నారు. ఇల్లులేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ప్రజల నుంచి పెద్ద ఎత్తున అర్జీలు స్వీకరిస్తామని, లబ్ధిదారులతో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు హనుమప్ప, గోరుకల రాముడు పాల్గొన్నారు

తాగునీటి సమస్య రాకుండా జాగ్రత చర్యలు చేపట్టాలి : ఎంపీపీ

విశాలాంధ్ర - నందవరం : వేసవి సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎంపీపీ లక్ష్మీ దేవమ్మ, ఎమ్పీడీవో పుల్లయ్య అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామా ల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, మరికొన్ని గ్రామాల్లో సాధారణంగా ఉందన్నారు. వేసవి సమీపిస్తున్నందున ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య కచ్చితంగా ఏర్పాటు ఏర్పడు తుందని, అందుకు ప్రతి అధికారి తమ పరిధిలోని ఉన్న సమస్యలను ఉన్నతాధికార దృష్టికి తీసుకు వెళ్లేం దుకు కృషి చేయాలన్నారు. దీంతో గ్రామాల్లోని తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రూ.3కోట్లతో వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని, మరో రూ.కోటి పనులు మంజూరు కావాల్సి ఉందన్నారు. అనంతరం ఆయా శాఖ అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, డీటీ శశి ధర్ సుధర్ స్వామి, ఈవోపీఆర్డీ సందీప్, ఎంఈఓ సుదర్శన్ రెడ్డి, పీఆర్ అర్డ బ్ల్యూఎస్ ఏఈలు నరసింహులు, మూర్తి, ఏపీఎం రాఘవేంద్ర, ఏపీ వో శ్రీనివాసులు, ఎలక్ట్రికల్ ఏఈ నాగేంద్రప్ప, హెల్త్ సూపరిడెంట్ బలరాం, ఏవో కృష్ణ మూర్తి ముగతి, హాళహర్వి సర్పంచులు విరుపాక్షి రెడ్డి, తిమ్మప్ప, కార్యదర్శులు పెద్దా రెడ్డి, రామారావు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అవుకులో సామాజిక సమరసతయాత్ర

విశాలాంధ్ర-అవుకు : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సామాజిక సమరసతయాత్ర మంగళవారం అవుకు పట్టణానికి చేరుకుంది. ఈ యాత్రకు అవుకు పట్టణానికి చెందిన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి భజన బృందం మరియు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ యాత్ర బనగానపల్లె చింతామణి మఠం నుండి కందిమల్లాయపల్లె వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం వరకు ఏడు రోజులు జరుగుతుందని కాకనూరు శివయోగేంద్ర స్వామీజీ మరియు చాగలమర్రి అభినవ శంకరానంద స్వామీజీలు అన్నారు. అవుకు పట్టణంలోని సంత మార్కెట్ వీధిలో గల రామాలయం నుండి శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం వరకు సాగింది. ఈ సందర్భంగా స్వామీజీలు మాట్లాడుతూ హిందువులంతా ఒక తాటిపై రావాలని అందరూ హిందువులం అనే భావన కలగాలని ఈ యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చెన్నకేశవ స్వామి భజన బృందం సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన హిందూ సోదరులు పాల్గొన్నారు.

ప్రజలను ఐక్యం చేయడంలో మ్యూజిక్‌కు ప్రత్యేక స్థానం

విశాలాంధ్ర - పాణ్యం : ప్రజలను ఐక్యం చేయడం, యువతకు మ్యూజిక్‌ను తన కీలకమైన అభిరుచి మూల స్తంభంగా సంబరం చేయడంలో ప్రత్యేక స్థానంగా నిలిచినట్లు చీఫ్ మార్కెటింగ్ అధికారి కార్తీక్ మొ హేంద్ర తెలిపారు. లివింగ్ ఇట్ లార్జ్ స్ఫూర్తిని సంబరం చేస్తూ సీ గ్రామ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మూడో ఎడిషన్‌ను గొప్ప ప్రారంభాన్ని సూచిం చిందని చెప్పారు. దీనిని తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేసేలా ఇటీవలే హైదరాబాదులో గొప్ప ప్రదర్శనతో ప్రారంభించినట్లు తెలపడానికి తమకెంతో గర్వంగా ఉందన్నారు. దీని ద్వారా ఇనిస్టాలేషన్స్ లీన మయ్యే కళా ప్రదర్శనలు, ఆహారపు అనుభవాలు, పలు రకాల సంబరాలను సృష్టించిందని చెప్పు కొచ్చారు. ఈ గ్రాండ్ ఫినాలేలో మ్యూజిక్ దిగ్గజం అమిత్ త్రివేది వైభవోపేతమైన ముగింపు చర్య ఫెస్టివల్ యొక్క విభిన్నమైన మ్యూజిక్ సేలుల సిగ్నేచర్ మిశ్రమానికి పరిపూర్ణమైన చిహ్నంగా నిలిచిందన్నారు. గాయని నిఖిత గాంధీ, యోగిలు మాట్లాడుతూ ఈ బాక్స్ ఎల్లప్పుడూ మ్యూజిక్ ద్వారా హద్దుల్ని అధిగమించి ప్రయోగం చేస్తుందని చెప్పారు. మ్యూజిక్ ద్వారా సజీవమైన అనుభూతి చెందడానికి సంబంధించినదని వారు తెలిపారు. నేటితరం జనరేషన్ యొక్క సహజమైన సౌండ్ ను సృష్టిస్తూ ట్రెండ్స్‌ను అనుసరించడానికి బదులుగా సృష్టించే నేటి యువతతో ప్రతిధ్వనించే విలక్షణమైన సౌండును తయారుచేసింది అన్నారు. ఈసో సీజన్ కోసం పరిపూర్ణమైన వాతావరణాన్ని కలగజేయడం దీని యొక్క ఉల్లాసకరమైన సిరీస్ ను అందిస్తోందని వారు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

విశాలాంధ్ర - కోడుమూరు: పట్టణంలోని సుందరయ్య నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బి.భాగ్యరత్న భూమి పూజ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సుందరయ్య నగర్‌లోని అల్బిసోలా స్కూల్ లైన్ నందు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు గ్రామ సర్పంచ్ భాగ్యరత్న టీడీపి నాయకులు మాజీ సర్పంచ్ కేఈ రాంబాబు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కె.మధుసూదనరెడ్డిలతో కలిసి భూమి పూజ చేసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలతో గ్రామాల్లోని వీధులన్నీ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయని చెప్పారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, పంచాయితీ వార్డు సభ్యులు ఆర్ఎంపీ డాక్టర్ మౌళి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కోడుమూరు : యుక్త వయస్సులోని పిల్లలు, యువకులు మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోడుమూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ బి.నాగరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జీవీఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కోలోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మదన్ శేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వయస్సులో మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తైమూర్ బాష అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ బి.నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు బీడీ సిగరెట్, గుట్కా, ఖైని, గంజాయి, వైన్, హెరాయిన్, ఇ-సిగరెట్స్ వంటి మాదకద్రవ్యాలు తీసుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా జరిగే నష్టాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నరసప్ప, హెల్త్ సూపర్వైజర్ కమాల్ సాహెబ్, హెడ్ నర్స్ లక్ష్మీదేవి, కౌన్సిలర్ శ్వేత, పాఠశాల ఉపాధ్యాయులు, మూడో సచివాలయం హెల్త్ సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులు దౌలత్ ఖాన్ న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ వేధింపుల వల్ల మృతి చెందిన మాజీ సైనికులు దౌలత్ ఖాన్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని మొదటగా ఎఎస్పిని కలిసి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. తరువాత నంద్యాల పురపాలక సంఘం ఎదురుగా నిరసన ప్రదర్శన చేశారు. దౌలత్ ఖాన్ న్యాయ పోరాట కమిటీ సభ్యులు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ రాష్ట్రంలోనే అవినీతి మున్సిపాలిటీలో మొదటి స్థానంలో ఉందని, వీరి అవినీతి వల్ల కార్గిల్ వీరుడు, మాజీ సైనికులు దౌలత్ ఖాన్ మృతి చెందారని ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. కమిటీ సభ్యులు మస్తాన్వలి మాట్లాడుతూ మంత్రి ఫరూక్ వెంటనే దీనిలో కలుగజేసుకొని దౌలత్ ఖాన్ చావుకు కారణమైన మున్సిపల్ సిబ్బందిని శిక్షించాలని, ఆ కుటుంబాన్ని రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఆయన కుటుంబంలో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి జీవన ఉపాధి ఇవ్వాలని కోరారు. కమిటీ సభ్యులు బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఆయన మృతికి మున్సిపల్ కమిషనర్ కారణమని ఆయనను శిక్షించాలని దౌలత్ ఖాన్ కుటుంబాని ఆదుకోవాలని పేర్కొన్నారు. కమిటీ కన్వీనర్ ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ నంద్యాల ఎమ్మెల్యే, మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకొని ఆ కుటుంబానికి ఆదుకొని మూడు డిమాండ్లను నెరవేర్చాలని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు కేఏ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించి విచారణ జరిపించి దోషులను శిక్షించి దౌలత్ ఖాన్ గారి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కో-కన్వీనర్ షేక్ సుహిల్, మస్తాన్ ఖాన్, మజీద్ ఖాన్, అబ్దుల్ కలాం, ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలోని ఉపకారగారంలోని న్యాయ సహాయ కేంద్రాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారగారంలో ఉన్న ముద్దాయిలతో ఆయన మాట్లాడారు. న్యాయ సహాయ కేంద్రం కారాగారంలోని ముద్దాయిలకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుందని, ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందన్నారు. నిందితుల కేసులకు సంబంధించి వాయిదా వివరాలు అందుతున్నాయా లేదా, నిందితులు అందరికీ న్యాయవాదులు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఏదేని సమస్యలు ఉంటే ఆన్లైన్ నెంబర్ 15100 ద్వారా సేవలను అభ్యర్థించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ కేంద్రం న్యాయవాది షాహినా బేగం, ఇన్చార్జి ఉపకారాగార అధికారి సుబ్బయ్య, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేయండి : ఎంపీపీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్న గ్రామ సచివాలయ కార్యదర్శి మరియు మండల స్థాయి అధికారులు సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం పిలుపునిచ్చారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో సి శివమల్లేశ్వరప్ప అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్నటువంటి ప్రజా సమస్యలను ఎంపీటీసీలు సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారని వాటిని సత్వరమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. శిరివెళ్ల మండలం యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలోని జగనన్న లేఅవుట్ కాలనీలో బోరు సమస్య గత కొన్ని నెలలుగా తీరలేదని, నీటి బోరు ప్రైవేటు వ్యక్తిదా లేక ప్రభుత్వానిదో అధికారులు నిర్ధారించి కాలనీ ప్రజలకు నీటిని అందించాలని యర్రగుంట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ శుభాన్‌వలి కోరారు. కామినేని పల్లె గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించి గ్రామంలోని మౌలిక వసతులకు పరిసరాల పరిశుభ్రతకు గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి అధికారులను కోరారు. ఎంపీటీసీ జయరామిరెడ్డి మాట్లాడుతూ యర్రగుంట్ల గ్రామంలో స్మాల్ స్టోరేజ్ బ్యాంకులకు పై మూతలు లేవని సంబంధిత అధికారులు మూతలు ఏర్పాటు చేసి నీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్త వహించాలని కోరారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు రబీలో సాగుచేసిన అన్నదాతలకు అందుబాటులో ఉంటూ యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్, ఎంపీడీవో ఎమ్మార్వో గృహ నిర్మాణ శాఖ పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ పశుసంవర్ధక శాఖ వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల నుండి అధికారులు ప్రసంగించి తమ నివేదికలను చదివి వినిపించారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన అధ్యక్షులు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఆర్ఐ ఒ.గురువయ్య శెట్టిని, డీవీఈఓ పరమేశ్వరరెడ్డిలచే రాష్ట్ర ఒకేషనల్ కళాశాలలో అసోసియేషన్ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒకేషనల్ జూనియర్ కళాశాలల ప్రెసిడెంట్ కొంకతి వేణుగోపాల్, సెక్రటరీ ఎస్.దేవదానం, ట్రెజరర్ బి.సునీల్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమన్వయకగా రమణ

విశాలాంధ్ర - నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలో మంగళవారం రాయల్ ఫంక్షన్ నందు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కె.వి రమణ నియోజకవర్గ సమన్వయకర్తగ ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు విజ్జి మాదిగ, ప్రేమ రాజు మాదిగ, మండల అధ్యక్షుడు నాగరాజులు నియోజకవర్గ సమన్వయకర్త కేవీ రమణ మాదిగను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోరామకృష్ణ మాదిగ,బొల్లవరం రాముడు మాదిగ ఏబీఎం పాలెం మహేష్, నాగేశ్వరరావు,టౌన్ కమిటీ అధ్యక్షులు బోల్లెద్దుల ఏసన్న, టౌన్ ఉపాధ్యక్షులు అశోక్,సగ్గేల వెంకటేశ్వర్లు సగ్గే శంకర్, జంగం సూరి, నాగేశ్వరరావు, 22వార్డ్ ఇంచార్జ్ కళాకారు, నాయకంటి రాము, విక్రమ్,అంటేవివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

బాపనంతపురంలో పొలం పిలుస్తోం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని బాపనంతపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కంది, మినిము పంటలలో సస్యరక్షణ చర్యలను గురించి రైతులకు వివరించారు. పట్టు పరిశ్రమ అధికారిని అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం నిర్వహించిన ఎంఏ షరీఫ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు ఎంఏ షరీఫ్ పర్యటనలో భాగంగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆధ్వర్యంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అసెంబ్లీ నియోజకవర్గ నాయకులతో బూత్ ఇంచార్జ్ లు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని, వైఎస్ఆర్సిపి పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భౌతిక దాడులు చేసినా తట్టుకొని తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడి పార్టీని గెలిపించారన్నారు. అనంతరం ఇమాములు, మౌజోన్‌ల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మైనార్టీ సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, బూతు ఇన్చార్జిలు అభిమానులు, ముస్లిం మైనార్టీ నాయకులు మత పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: ఎస్సార్బీసీ 8వ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ అనంత రామ సుబ్బారెడ్డి, అల్లూరు నీటి సంఘం అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి, తుడుమలదిన్నె నీటి సంఘం అధ్యక్షుడు పేరెడ్డి రామ సుబ్బారెడ్డి, కొండ సుంకేసుల నీటి సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, అల్లూరు గ్రామ టీడీపీ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ రామ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.

ఘనంగా లాలా లజపతిరాయ్ జయంతి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ తాలూకా అప్సా అధ్యక్షులు అమీర్ భాష ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక ఐడిఎస్ స్కూల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ చేసిన సేవలను గుర్తు చేసుకు న్నారు. ఆయన స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ లింగారెడ్డి, ఉపాధ్యాయులు షేక్షావలి, గణేష్, ఇమామ్ హుస్సేన్, రామాంజనేయులు, షబ్బీర్ బాష పాల్గొన్నారు.

ఏపీ చరిత్రను తిరగ రాసిన లోకేష్ యువగళం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : ఆంధ్రప్రదేశ్‌లో నారా లోకేష్ యువగలం పాదయాత్ర ఎపి రాజకీయాలను తిరగ వ్రాసిందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం అయన కోవెలకుంట్లలో విలేక్లతో మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనపై సమర శంఖారావం పూరించి రాష్ట్ర రాజకీయాలనుమలుపు తిప్పి చారిత్రాత్మక యువగళం పాదయాత్రకు రెండేళ్లు నిండాయని చెప్పారు. నాటి వైసిపి గుండాలు మా యువనాయకుడి ఎన్ని ఇబ్బందులు పెట్టిన కూడా విశ్వాసముతో ముందడుగు వేశాడు. కానీ రౌడీల బెదిరింపులకు తలవగ్గలేదు.రాష్ట్రంలో 5కోట్ల మంది అశలు ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం వరదరాజుల స్వామిపాదాల చెంత నుంచి 2023 జనవరి 27 తేదిన పాదయాత్రగా ప్రజలోకి వెళ్లిన యువ నేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయముఖచిత్రమే మారిందన్నారు. రాష్ట్రంలో 11 ఉమ్మడి జిల్లాలో 97అసెంబ్లీ నియోజక వర్గాంలో 232 మండలాలు 2097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132కిలో మేర యువగళం సాగిందన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి, గడ్డం అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

పరస్పర సహకారంతో ఆర్థిక అభివృద్ధి సాధించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నుండి రుణాలు పొందిన వారు పరస్పర సహకారంతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని, రుణాలను సద్వినియోగం చేసుకోవాలని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయంలో 176 మంది మహిళలకు 25 లక్షల63వేల రూపాయల రుణాలను చైర్పర్సన్ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా మహిళా సహకార్ బ్యాంక్ ను నిర్వహిస్తూ పేదింటి మహిళల ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. మహిళా సాధికారతకు చేస్తున్న సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ శిల్పా మహిళా సహకార్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని గుర్తు చేశారు. రుణాలు పొందిన మహిళలు పరస్పర సహకారం అందించుకొని సకాలంలో రుణాలను తిరిగి చెల్లించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. భవిష్యత్తులో మరింత మందికి రుణాలను అందిచేందుకు సంస్థను ముందుకు తీసుకెళ్లడానికి సహకారం అందించాలని, తాము చేస్తున్న సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సమరసత యాత్ర ప్రారంభం

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో సామాజిక సమరసత యాత్ర ప్రారంభోత్సవం సమావేశం ఘనంగా జరిగింది అని ప్రఖండ కార్యదర్శి జరగాని ఓబుల్ రెడ్డి తెలియజేశారు. రథం పూజ అనంతరం, స్వామీజీలు శివ యోగేంద్ర సరస్వతి, అభినవ శంకరానంద స్వామి, రవలకొండ స్వామిజి జ్ఞానానంద స్వామి, జ్ఞానేశ్వరి మాత, దక్షిణాంధ్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి, ముఖ్య వక్త గుమ్మల్ల సత్యం, దక్షిణాంధ్ర ప్రాంత సహకార దర్శి ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌలేశ్వర్ రెడ్డి ,కార్యదర్శి ,కిషోర్ కుమార్, ప్రఖండ కార్యదర్శి గెలగాని ఓబుల్ రెడ్డి అధ్యక్షులు రమణారెడ్డి సహకార దర్శులు మధుసూదన్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,లాయర్ మాధవరెడ్డి, జగన్నాథరెడ్డి, గడ్డం నాగేశ్వర్ రెడ్డి, కంకర ఫ్యాక్టరీ సిహెచ్ నాగిరెడ్డి, నాగ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులను శక్తివంతం చేసేందుకే..

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : దేశ వ్యాప్తంగా ఉన్న చిరు వ్యాపారులను ఈ-కామర్స్ ద్వారా శక్తి వంతం చేసేందుకే అమెజాన్ ప్రధాన లక్ష్యమని అమెజాన్ ఇండియా సెల్లింగ్ పార్ట్నర్ సర్వీసెస్ డైరెక్టర్ అమిత్ నందా పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ది ఖోగే తోబి ఖోగె ప్రచారాన్ని ప్రారంభిం చింది తెలపడానికి తమకేంతో గర్వంగా ఉందన్నారు. ఇందులో మూడు సృజనాత్మక,హాస్య భరితమైన వాణిజ్య భరితమైన ప్రకటనలు ఉన్నాయని తెలిపారు. 180 గ్లోబల్ మార్కెట్ల ప్లేసులకు అవకాశాలు తద్వారా వ్యాపార అంశాలను సాధించడంలో, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో విజయవంతం సాధించడంలో తాము సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నా మన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన విద్యుత్ ఏఈలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తాలూకాలోని రుద్రవరం, శిరివెళ్ల మండలాల నూతన ఏఈలు మంగళవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాద పూర్వకంగా కలిశారు. రుద్రవరం, సిరివెళ్ల మండలాలకు నూతన ఎలక్ట్రికల్ ఏఈలుగా బాధ్యతలు తీసుకున్న రుద్రవరం ఏఈ సునీల్ కుమార్, శిరివెళ్ల ఏఈ నాగార్జునలు ఆళ్లగడ్డ డీఈఈ రవికాంత్ చౌదరి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కోసిగి: అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కోసిగి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పి.ఈరన్న అధ్యక్షతన, ఇంచార్జీ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు నేతృత్వంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి హాజరైనారు. ముందుగా ఎజెండా ప్రకారం అయా శాఖల అధికారులు వివరణలు ఇస్తుండగా అయా శాఖల అధికారులపై ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సియం జగనన్న, పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చేశారన్నారు. ఈ ప్రభుత్వంలో క్రిందిస్థాయి నాయకుల ఒత్తిడి వల్ల అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తగదని, గ్రామాల్లో సర్పంచ్లలకు, ఎంపీటీసీలకు ప్రోటోకాల్ పాటించాలని, అధికారులు ప్రజలతో మమేకమై మన్ననలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పవిత్రపాటిల్, ఎమ్మార్వో రుద్ర గౌడ్ ఏపీవో మాధవ్ శంకర్, ఏవో రాజు, పీఆర్ఏఈ, ఆర్ డబ్ల్యూస్ ఏఈ ఆయా శాఖల అధికారులు, ఎంపీటీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

దౌలత్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించిన అహ్మద్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాలలోని మాజీ సైనికులు దౌలత్ ఖాన్ గృహం నందు వెళ్లి కుటుంబ సభ్యులను రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ పరామర్శించారు. అనంతరం మాజీ సైనికులు దౌలత్ ఖాన్ కుటుంబ సభ్యులతో కూర్చొని ఈ విషయం గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు.